# దర్శకుడు కావాలి!




- వసుంధర

**భువనేశ్వర్‌లో** రీజియనల్ రీసెర్చి లాబరేటరీ ఊరికి బాగా దూరంగా ఉంటుంది. అందులో పని చేసే ఉద్యోగులందరికీ లాబరేటరీని అనుకునే ఉన్న కాలనీలో క్వార్టర్సు ఉన్నాయి. తగినంత జనాభా ఉండడం వల్లనూ, ఊరికి చివరగా ఉండడం వల్లనూ లాబరేటరీ కాలనీ ఉద్యోగుల సౌకర్యార్థం ఒక స్టాఫ్ క్లబ్బూ, ఒక కో ఆపరేటివ్ స్టోర్సూ ఉన్నాయి. స్టాఫ్ క్లబ్ వినోదాన్నీ, కో ఆపరేటివ్ స్టోర్సు అవసరాలనూ సమకూర్చడం జరుగుతుందని అందరూ అభిప్రాయ పడ్డారు. అయితే, ఈ రెండు సంస్థలనూ నడపడానికి కొందరు మనుషులు కావాలి. లాబరేటరీ ఉద్యోగుల్లోనే కొందరు ముందుకు వచ్చి స్వచ్ఛంద సేవ చేయడంతో ఈ సంస్థలు కొద్ది సంవత్సరాలుగా నడుస్తున్నాయి. ఇటు స్టాఫ్ క్లబ్బుకానీ, అటు కో ఆపరేటివ్ స్టోర్సుకానీ నడపడం శ్రమతో కూడినపని. విమర్శించే వారేకానీ సహకరించే వారు ఉండరు. విమర్శించే వారిలో ఒకరు కూడా ముందుకు వచ్చి స్వచ్ఛంద సేవ చేయరు. అలాగని విమర్శించడం మానరు. అందువల్ల ఈ సంస్థలకు కార్యదర్శి పదవికి ఎవ్వరూ ముందుకు రారు. లాబరేటరీ డైరెక్టరు బలవంత పెట్టి ఏటా కొందరు ఉద్యోగులను ఒక సంవత్సరం పాటు ఈ సంస్థలను నడపడానికి గాను నామినేట్ చేస్తాడు. అప్పనిసరి అయి ఆయా ఉద్యోగు లాయా పదవులను నిర్వహిస్తారు.

ఇటీవలే లాబరేటరీలో కొత్తగా పాతిక ముప్పై మంది యువక సైంటిస్టులు చేరారు. వారందరూ ఉత్సాహంతో ఉరకలు వేస్తూ ఉన్నవారు. భువనేశ్వర్ అద్భుత ప్రకృతి సౌందర్యాన్ని చూస్తూ పరవశిస్తున్నవారు.

లాబరేటరీలో చాలాకాలంగా పని చేస్తున్న ప్రహ్లాద్‌కుమార్ తమాషా మనిషిగా ప్రసిద్ధికెక్కాడు. సుమారు ముప్ఫై అయిదేళ్ళ ప్రహ్లాద్ కుమార్ మాతృభాష ఒరియా అయినప్పటికీ, అన్ని భాషల వారితోటీ యథేచ్ఛగా సంచరిస్తూ, నలుగుర్నీ నవ్వించి తాను నవ్వే మనిషిగా పేరు గాంచాడు. ప్రహ్లాద్ కుమార్‌లో ఉన్న బలహీనత అల్లా సలహా లివ్వడం. తాను స్వయంగా ఏ పనీ చేయకుండా అనుకున్న పని నెరవేర్చడానికి పనికి వచ్చేది సలహా ఒక్కటే అని అతడి అభిప్రాయం. అడిగినా, అడక్క పోయినా పది మందికీ సలహా లివ్వడం అతడి అలవాటు. సలహాలిచ్చి ఊరుకోకుండా తన సలహా ఎలా ఆచరిస్తున్నదీ కూడా గమనిస్తాడతను.

సలహాలిస్తాడని భయపడి చాలా మంది ప్రహ్లాద్ కుమార్ దగ్గర తమ సమస్యలను చెప్పుకునే వారు కారు. ఎందుకంటే ప్రహ్లాద్ కుమార్ సలహాలిచ్చి ఊరుకోడు!

ఈ కారణంగా ప్రహ్లాద్ కుమార్‌కు ఏదైనా లోటు అంటూ ఉంటే అది భర్తీ చేయడానికన్నట్లుగా లాబరేటరీలో కొత్తగా ఈశ్వరన్ చేరాడు.

అతను దక్షిణ భారతానికి చెందినవాడే అయినప్పటికీ చదువు మాత్రం ఢిల్లీలోనే చదువుకున్నాడు. అతడి గురించిన మిగతా విశేషాలు మనకు అప్రస్తుతం. తెలుసుకో దగినదల్లా అతడు సూచనా ప్రియుడన్న విషయమే!

ప్రహ్లాద్ కుమార్‌కు సలహా లివ్వడం ఎంత ఇష్టమో, ఈశ్వరన్‌కు ఎదుటి వారి నుండి సూచన లందుకోవడం అంత ఇష్టం! పాతిక ఏళ్ళ వయసులో ఉన్న ఈశ్వరన్ యువక రక్తం అదే పనిగా పొంగిపోతూ నలుగురి దృష్టిని ఆకర్షించే పని ఏదైనా చేయుమని ప్రోత్సహిస్తూంది.

వీరిద్దరూ తారగానే ఒక పక్కను చేరారు. ప్రహ్లాద్ ఈశ్వరన్‌ను స్పోర్ట్స్‌క్లబ్ కార్యదర్శిగా పోటీ చేయుమని సలహా ఇచ్చాడు.

"నేను ఏ పనిని అయినా ఎదుటి వారి సూచన పైనే ప్రారంభిస్తాను. మీరు నాశక్తిని అంచనా వేసి ఈ పదవికి పోటీ చేయమంటున్నారు. కానీ, నాకు అదంత సులువుగా లభిస్తుందా?" అన్నాడు ఈశ్వరన్ అనుమానంగా.

నిజానికి ఆ పదవి చేపడతానని ఎవరైనా ముందుకు వస్తే అంతకంటే విశేషంలేదు. ఆ క్లబ్ చరిత్రలో అదొక అపూర్వ సంఘటన అవుతుంది. కానీ, ఈశ్వరన్ దృష్టిలో లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ వగైరా పెద్ద సంస్థలు మెదులుతున్నాయి. ఎంతో ఇన్‌ఫ్లుయన్స్ ఉండి, డబ్బు ఉండి కూడా చాలామంది ఆ సంస్థల్లో కార్యదర్శి పదవులు సంపాదించలేరని అతనికి తెలుసు.

ఈశ్వరన్‌కు ఇక్కడి క్లబ్ సంగతి సరిగ్గా అర్థం కాలేదని ప్రహ్లాద్ గ్రహించాడు. అయితే దొరక్క దొరక్క దొరికిన ఈ సూచనా ప్రియుణ్ణి అతడు సులభంగా వదులు కోదల్చు కోలేదు.

"నేను మీ పక్కన ఉండగా మిమ్మల్నెవ్వరూ పోటీలో ఓడించలేరు. అయినా ఎన్నికలకు మానిఫెస్టో ఒకటి తయారు చేయండి. క్లబ్‌కు మీరు చేయదల్చుకున్న సేవను వివరించండి" అన్నాడు ప్రహ్లాద్.

ప్రహ్లాద్ సూచించిన ఇతరులను సహకార్యదర్శి, కోశాధికారి వగైరా పదవులకు ఎన్నుకుని, నామినేషన్లు దాఖలు చేశాడు ఈశ్వరన్. ఎన్నికలకు ముందుగానే ఒక చిన్న సమావేశం ఏర్పాటు చేసి, అందులో ఎన్నిక అయ్యాక తను క్లబ్బుకు చేయగల సేవ గురించి వివరించి తనకి సదవకాశం ఇప్పించమని సభికులందర్నీ కోరాడు.


అందరికీ ఇదొక వినోదంగా పరిణమించింది. క్లబ్ ఎన్నికల కంత హడావుడి జరుగుతుందని ఎవ్వరూ ఊహించలేదు. ఈశ్వరన్ ఉపనాయకుడని చాలా మంది అనుకోసాగారు. ప్రహ్లాద్ అతన్ని ఆట పట్టిస్తున్నాడని మరికొందరను కున్నారు. కానీ, ఇది అదనుగా తీసుకుని కొందరు ఈశ్వరన్ వద్దకు వెళ్ళి, "ఫలానావాడు నీ మీద పోటీ చేద్దామను కుంటున్నాడట" అని తప్పుడు సమాచార మందించి కంగారు పెడుతూండేవారు.

వెంటనే ఈశ్వరన్ ప్రహ్లాద్‌ను అడిగేవాడు. ఆ ఫలానా పోటీ చేయడని ప్రహ్లాదుకు తెలుసును. కానీ, అప్పుడు తన సలహా అవసరముండదని భావించి "నువ్వు వెళ్ళి ఫలానాను ఎన్నికల్లోంచి విరమించుకోమను. అతడు అసలు తను పోటీ చేయడంలేదని వాదిస్తాడు. నమ్మకు. నువ్వు గట్టిగా చెబితే మానేస్తాడు" అనేవాడు. ఈశ్వరన్ ఫలానా దగ్గరికి వెళ్ళి, చాలా ఇబ్బంది పెట్టేవాడు. ఇది చాలా మందికి వినోదం కావడంతో ఈశ్వరన్ అయిదారుగురు ఫలానాలను కలుసుకుని ఎన్నికలనుంచి విరమించుకోమని కోరాడు.

క్లబ్ ఎన్నికల గురించి ఎన్నో వినోద కథలు తయారయ్యాయి. ఇళ్ళలో కూడా చాలా మంది ఇవే చెప్పుకుని వినోదించేవారు.

ఆఖరికి క్లబ్ ఎన్నికలు వచ్చాయి. ఏ పోటీ లేకుండా ఈశ్వరన్ ఎన్నికయ్యాడు. తరవాత అతడు ప్రహ్లాదును కలుసుకుని, "నేను అనవసరంగా హడావుడి చేశానేమో? చాలా సులభంగా ఎన్నిక ముగిసింది" అన్నాడు.

"మీ హడావుడి వల్ల మీకు పోటీ లేకుండా పోయింది. మీ మానిఫెస్టో చాలా మందికి నచ్చింది. ఇక్కడ అందరూ చదువుకున్నవారు గదా! మరింక ఎవ్వరూ పోటీ పెట్టలేదు" అన్నాడు ప్రహ్లాద్.



ఇండెంటింగ్ ఏజంట్లు: (ఆంధ్ర ప్రదేశ్-ఉత్తరం) బాలాజీ టెక్స్‌టైల్ ఏజన్సీస్, 3-4-394 లాడ్ బజార్, సికిందరాబాదు 3. (ఆంధ్ర ప్రదేశ్-కోస్తల్) సంగం టెక్స్‌టైల్స్ ఏజన్సీస్, 230-డి.బి.రోడు, ఆర్.ఎస్.పురం, కోయంబత్తూరు 2. ఎన్‌టైస్ గుడ్డలు అన్ని ఎన్.టి.సి. కోషూములలోనూ దొరుకును.

క్లబ్ కార్యదర్శిగా ఈశ్వరన్ చాలా ఆసక్తి తీసుకున్నాడు. కానీ, ప్రతి విషయంలోనూ ప్రహ్లాద్ దగ్గరికి వెళ్ళి సలహాలు అడిగేవాడు. కొంతకాలం ఇలా జరిగేసరికి ప్రహ్లాద్‌కు క్లబ్ కార్యదర్శి తనా లేక ఈశ్వరన్నా అని అనుమానం కూడా వచ్చింది. "మీరు మరీ ఎక్కువగా నామీద ఆధారపడుతున్నారు" అన్నాడు.

"మీ శక్తి నాకు తెలుసు. మీ సూచన కారణంగానే నేను క్లబ్ సెక్రటరీని అయ్యాను. నాకు సాయపడడం మీ బాధ్యత" అన్నాడు ఈశ్వరన్.

బాధ్యతలు స్వీకరించడం బొత్తిగా ఇష్టంలేని ప్రహ్లాద్‌కు ఈ బాధ్యత స్వీకరించడం మాత్రం తప్పలేదు. ప్రస్తుతం క్లబ్ సెక్రటరీతో సమంగా అతనికీ పని ఉంటూంది.

సంవత్సరం మధ్యలో సాంస్కృతిక వారోత్సవాలు జరపాలని ఈశ్వరన్ అనుకున్నాడు. అందుకు కార్యక్రమాన్ని ప్రహ్లాద్‌తో సంప్రదించి రూపొందించాడు. ప్రహ్లాద్‌కు ఆ పనిలో చాలా స్వంత పనులు ఆపుకోవలసి వచ్చింది. ఒరియా నాటకం పేరు ప్రహ్లాదే సూచించగా దీనికి ఈశ్వరన్ వెంటనే అంగీకరించి ప్రహ్లాద్‌ను దర్శకత్వపు బాధ్యత చేపట్టమన్నాడు. ప్రహ్లాద్ తప్పించుకోలేకపోయాడు.

సాంస్కృతిక వారోత్సవాలలో ఆ నాటకానికి మంచి పేరు వచ్చింది. ప్రహ్లాద్ దర్శకత్వాన్ని చాలా మంది అభినందించారు కూడా. అందుకు ప్రహ్లాద్ ఆనందించకపోలేదు. కానీ, ఇదే అభినందనను ఏ విధమైన బాధ్యతా స్వీకరించకుండా పొందగల శక్తి తనకు ఉన్నదని అతనికి తెలుసును. అందువల్ల అతడి మనసులో కాస్త బాధ ఉన్నది.

ప్రహ్లాద్ సూచనపై ఆ సంవత్సరం ఆటల పోటీలు ఎక్కువగా జరిగాయి. అతడు సూచించిన కారణంగా చాలా ఆటలకు అతడినే అంపైర్‌ను చేశాడు ఈశ్వరర్.

ప్రహ్లాద్‌ను ఇంటివద్ద భార్య నిందించేది—"అంత సరదా ఉంటే మీరే క్లబ్ సెక్రటరీ కావలసింది. సాయంత్రాలు ఇంటి పట్టున ఉండడం తగ్గిపోయింది" అని ఆమె అంటూంటే అతను మౌనంగా వినేవాడు.

ఏది ఏమైనా ఒకనాటి దైవ భక్తుడైన ప్రహ్లాద్ కుమార్, ఇప్పుడు ఈశ్వరన్ అనే పేరు కల భక్తుణ్ణి సంపాదించు కున్నాడని అంతా అంటూండే వారు. కొందరు అలా అనుకున్నారని తెలిసి కూడా ఈశ్వరన్ తన పద్ధతి మానలేదు.

ఈ విషయం కాలనీదాటి ఎలా బయటికి వెళ్ళిందో తెలియదుకానీ, ఒక రోజున ప్రహ్లాద కుమార్ ఇంటికి ఒక పరమశివన్ వచ్చాడు. తనను పరిచయం చేసుకుని, "మనకు ఇదివరలో పరిచయం లేదు. ఒకసాయంకోరి మీ ఇంటికి వచ్చాను" అన్నాడు.

"చెప్పండి" అన్నాడు ప్రహ్లాద్.

"నాకూతురు బంగారు బొమ్మలా ఉంటుంది. మీ లాబొరేటరీలో పని చేస్తున్న ఈశ్వరన్‌కి ఇచ్చి పెళ్ళి చేయాలను కున్నాను. ఏకారణం వల్లనో అతడు అంగీకరించ లేదు. మీరు చెబితే ఏమైనా వింటాడని నాకు తెలిసింది. ఈ సంబంధం కుదర్చాలి" అన్నాడు పరమశివర్.

"నన్ను క్షమించండి. ఈ పని నావల్ల కాదు" అన్నాడు ప్రహ్లాద్.

పరమశివన్ ఎంత వేడుకున్నా ప్రయోజనంలేకపోయింది. ఆయన విచారంగా అక్కడి నుంచి వెళ్ళిపోయాడు.

"మీ భక్తుణ్ణి మీ సలహాతోనే ఒక ఇంటి వాణ్ణి చేస్తారను కున్నాను. కానీ, ఇలా నిరాకరిస్తారనుకోలేదు" అంది ప్రహ్లాద్ భార్య ఆశ్చర్యంగా.

"వాడు సూచనాప్రియుడు. నా సలహాతోనే ఈ పెళ్ళి చేసుకున్నానని రేపటి నుంచి తన సంసార భారమంతా నా నెత్తిమీదనే పెడితే, అందుకు తగ్గ బాధ్యతలన్నీ నాకే అప్పగిస్తే చావాలి! ఇప్పటికే స్టాఫ్ క్లబ్‌లో చస్తున్నాను" అన్నాడు ప్రహ్లాద్.

ప్రహ్లాద్ భార్య అదోకరకంగా నవ్వుతూ—"అతడి సంసార బాధ్యతలు మీకు అప్పగిస్తే మీకూ మంచిదేగా?" అంది.

ఆమె ఉద్దేశ్యం అర్థంకాగా—"ఈశ్వరన్ అంత తెలివి తక్కువవాడు కాడు. నాటకంలో తను నటుడుగా ఉండి నన్ను దర్శకుణ్ణి చేశాడు. ఆటల్లో పాల్గొని తను ప్రైజ్ కొట్టి నన్ను అంపైర్‌ను చేశాడు.. తను సెక్రటరీగా ఉండి పేరు తెచ్చుకుంటూ నా దగ్గర అన్ని సలహాలూ తీసుకున్నాడు. అనుభవం అతనిది. శ్రమనాది! ఇంత వరకూ ఏమోకాని ఇకముందు విషయాల్లో దర్శకత్వపు బాధ్యత తీసుకోవడం మాత్రం నావల్లకాదు!" అన్నాడు ప్రహ్లాద్

ఈ సమాధానం వింటూ ప్రహ్లాద్ భార్య పడి పడి నవ్వసాగింది. ★


# పైపై చికిత్సలు మొటిమల మూలకారణాన్ని పోగొట్టలేవు.

యోగా లాగానే రక్త దోషాంతక్ అంతర్గత ప్రశాంతతను కలిగిస్తుంది.
మొటిమలు లేని అందాన్ని యిస్తుంది.

రక్తదోషాంతక్ యోగా లాగానే గొప్ప సాంప్రదాయం గల ఆయుర్వేదం నుంచి తయారైంది. మొటిమలు, చీడుము, చర్మంమీద మచ్చలు : ఈ వ్యాధుల బాహ్య లక్షణాలను పోగొట్టటంకంటె వాటి మూలకారణాన్ని కనుక్కోవటం ముఖ్యం

**అసమన్వయం** : యోగా లాగానే రక్తదోషాంతక్ కూడా శరీరపు పనులలోని అంతర్గత అసమన్వయం రక్తాన్ని మలినం చేస్తుందని నమ్ముతుంది. ఈ రక్త మాలిన్యమే అందాన్ని పాడుచేసే మచ్చలను చర్మంమీద కలిగిస్తుంది. ఈ సమస్యకి ఆయుర్వేదపు అన్వేషణ ప్రకృతి సిద్ధమైన ఉపశమనతో కూడిన సమాధానాన్ని కను. గొంది — మూలికలతో కూడిన అంతర్గతమైన చికిత్స. అదే రక్తదోషాంతక్.



**సమన్వయాన్ని కలిగించటం** : మీ విశ్వాసానికి పాత్రమైన యీ ఆయు ర్వేదపు మందు లోని మూలికలు, జీర్ణక్రియ, బాహ్యక్రియ. రక్త ప్రసరణ వంటి శరీరంచేసే ముఖ్యమైన పనులను సరిచేసి మీకు అంతర్గత ప్రశాంతతను, చర్మ సౌందర్యాన్ని కలిగిస్తాయి. కాని. ప్రతిరోజూ చెప్పబడిన మోతాదులో రక్త దోషాంతక్‌ను వాడి తీరాలి. అంతేకాదు. మీ చర్మం సహజ సౌందర్యాన్ని పొందాక కూడా యింకా కొంతకాలం యీ చికిత్సను కొన సాగించటం ఎంతో ముఖ్యం. మీ శరీరం అంతర్గత ప్రశాంతతను తనంతట తానే కలిగించుకునేవరకూ.

## రక్త దోషాంతక్

మచ్చలు లేని చర్మ సౌందర్యానికి, నికార్సైన ఆయుర్వేదపు రక్త శుద్ధ కారిణి




అపొలి ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్
1184/4. శివాజీనగర్,
పూనా 411005
టెలిఫోన్ నం. 51109.

everest/80/APL/428/tl